
విశ్వవిఖ్యాత నటసార్వభౌమ
డా॥ యన్.టి.రామారావు
నటించు
గజలక్ష్మి ఆర్ట్స్
యుగంధర్
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: పి.విద్యాసాగర్ దర్శకత్వం: కె.యస్.ఆర్.దాస్

:: తారాగణం ::

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ

డా॥ యన్. టి. రామారావు

జగ్గయ్య, ప్రభాకరరెడ్డి, కాంతారావు, త్యాగరాజు, ప్రసాద్ బాబు, జయమోహన్, ప్రభాకర్, జస్టిన్, ఆర్జా జనార్ధనరావు, చలపతిరావు, వర్మ, జగ్గారావు, చంద్రరాజు, సి. వి. రాము, అంజన్‌కుమార్, కృష్ణారావు, జి. వి.జి, ఎన్. వి. జగ్గారావు, రాజకుమార్, సుధాకర్, శ్యామ్, అప్పారావు, శీను, వెంకటేశ్వర్లు, వీరభద్రరావు, ఏచూరి, రాంబాబు, గణేష్, పోలారావు మొ॥

జయసుధ – జయమాలిని – లీల

మాష్టర్ రాజు, బేబీ దుర్గ

మరియు

నటశేఖర సత్యనారాయణ

పంపిణీదారులు

ఆంధ్రా :— పూర్ణా

యుగంధర్

కథాసంగ్రహం

యుగంధర్ పేరుమోసిన స్మగ్లర్. అతన్ని పట్టుకోవటానికి పోలీసులు ఎంతో ప్రయత్నిస్తారు. కాని అతను తప్పించుకుంటుంటాడు.

జయ అన్న రమేష్‌ను యుగంధర్ చంపుతాడు. ఆ పగ తీర్చుకోవడానికి జయ యుగంధర్ ముఠాలో చేరుతుంది.

కాని ఆమె చేరినమరునాడే యుగంధర్ పోలీసుల చేతిలో చనిపోతాడు. అతని స్థానంలో ఆదే పోలికలున్న విజయ్‌ను నియమిస్తాడు, పోలీసు సూపర్నెంటు.

అతనే యుగంధర్ అనుకొని విజయ్‌ను చంపడానికి ప్రయత్నిస్తుంది జయ! కాని నిజం తెలుసుకొంటుంది. యిద్దరూ పరస్పరం ప్రేమించుకుంటారు

విజయ్ స్మగ్లర్ల సమాచారం పోలీసు సూపర్నెంటుకు తెలియజేస్తే అతను పోలీసులతో వచ్చి స్మగ్లర్ల నందరినీ అరెస్టు చేస్తారు గాని, ఆ పోరాటంలో గుండుదెబ్బకు గురై సూపర్నెంటు చనిపోతాడు.

ఇప్పుడు విజయ్ చిక్కులో పడలాడు తాను యుగంధర్‌ని కానంటే పోలీసులు నమ్మరు! ఆ నిజం తెలిసిన ఒకవ్యక్తి పోలీసు సూపర్నెంటు! అతను చనిపోయాడు.

విజయ్ తాను యుగంధర్‌ని కానని ఎలా రుజువుచేసుకుంటాడు. తప్పించుకున్న స్మగ్లర్ ముతాను మళ్ళీ పోలీసులకి ఎలా పట్టించుస్తాడు—

'యు గం ధ ర్'

—చూడండి.

పాటలు

పాట 1

రచన : డా. సి. నా. రె

పాడినది : ఎస్. జానకి

పల్లవి : నాపరువం నీకోసం

పానుపువేసి వున్నదీ—వాకిలి తీసి వున్నదీ

కోరిక పండగా—నిండుగా—నాపరువం నావరువం

చరణం 1 : రాకరాక వచ్చావోయీ మా యింటికి

ఈ పేదరింటికి

లేక లేక వచ్చావోయీ నా కంటికి

నా చిగురొంటికి

ఈ సమయం—నా హృదయం

నిన్ను చూసి నాగులాగా ఊగుతున్నది

వెలిగేటు తున్నది నావరువం

చరణం 2 : ఒక్కనాటు యిక్కడే నువ్వుండిపోరా

రుచులందు కోరా !

ప్రియంగా నేనిప్పించేది తీసుకోరా

ఆపై చూసుకోరా !

ఈ రోజు—ఇక రాదు

ఈ కన్నెవయసు అందుకేలే కాగుతున్నది

సెగకాచు కున్నది నావరువం

పాట 2

రచన : వేటూరి

పాడినది : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

సాకీ& పెదా గొప్పల కుస్తీరా
పల్లవి : ఇది పేరుకు మాత్రం బస్తీరా
డబ్బులు నాస్తి - దాహాలు జాస్తి
బర్దస్తీకి వెయ్యర శాస్తి
జంతర్ మంతర్ నగరం !
బల్ వింతర దీని వివరం !!

చరణం 1 : ఆరేసు కెళ్ళినోడు పారేసు కొస్తాడు
తాళి తాకట్టు పెట్టి తాగి మరీ వస్తాడు
ఈ క్లబ్బు కెళ్ళినోడు పేకాడు కుంటాడు
పరువమ్మ కుంటాడు.
పట్నంలో బ్రతుకంతా లాటరీ
ఇది పాపిష్టి ప్యాషన్ల ఫ్యాక్టరీ
ఏం కాలమో ! ఏం ఖర్మమో !
ఎటు పోతుందిర భాయీ !
లోకం ఎటుపోతుందిరభాయీ !!

జంతర్

చరణం 2 : ఓనమః రానివాడు ఓట్లు కొనుక్కుంటాడు
ఎకరాలమ్మి అమ్మి ఎం ఎల్ ఏ అవుతాడు
సినిమా ఛాన్సుల కోసం పట్నంలో దిగుతారు
పల్లెకు మరి పోలేరు

బస్తీలో బ్రతుకంటె చావురా
భస్తే పెట్టేందుకు నలుగురైన కరువురా
ఏంన్యాయమో ! ఏం ధర్మమో !
ఎవరికి తెలుసుర భాయీ
మర్మం ఎవరికి తెలుసుర భాయీ జంతర్

పాట 3 రచన : ఆత్రేయ
పాడినది : ఎస్. జానకి అండ్
ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : దా దా దా దా దా
దాస్తే దాగేదా !
నీపై నాకున్న మోహం
నాలో రేపింది తాపం
పాపం నీదా ! వాదా !

చరణం 1 : ఎన్నో ఎన్నో రేలూ పగలు
నిన్నే నేనూ వెతికాను
నాలో నేను కాగి కాగి
రసికా ! కసిగా మిగిలాను
కసి తీరాలి కథ మారాలి
ఆశే లేదా నాలో వాదా ! దా దా

చరణం 2 : ఉక్కిరాడంటి బిగి కౌగిలిలో
ఉక్కిరి బిక్కిరి చేసేస్తా

మిన్నాగ:నురా విషకన్యనురా
సొగసులతోనే కాటేస్తా
ఇది నీ అంతో—మరి నా వంతో
ఏదో ఒకటి ఇక తేలాలి ! దా దా

చరణం 3 : పుట్టాము గనుక తప్పదు చావక
ముందూ వెనకా తేడాగా
ఏతాడైనా మూడే ముళ్ళు
సంబరమంతా మున్నాళ్ళు
కథ జరగాలి తుది తేలాలి
నీకూ నాకూ ముడి వేయాలి ! దా దా

పాట 4

రచన : పి. నా. రె.

పాడినది : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం & కోరస్

పల్లవి : నాకోసమే మీరొచ్చారు
మీ కోసమే నే వొచ్చాను
ఇంతకునేను ఎవరో తెలుసా !
నా పేరే యుగంధర్ యుగంధర్ నాకోసమే

చరణం 1 : మీరంతా చూసేది నన్నుకాదు—ఈ
ఊరంతా అనుకునేది నేనుకాదు
మంచికే మంచిని—మనిషిలో మనిషిని
ఏ యెదలో ఏముందో—ఏ పొదలో ఏ ముందో
పసికట్టి—పట్టేస్తా బుసకొట్టే కాటేస్తా
నా పేరే యుగంధర్...యుగంధర్...

చరణం 2 : నా మాటే వేదవాక్కు నావాళ్ళకు—నా
పేరంటే హడల్ దొంగ నాయాళ్ళకు
మంచికే మంచిని—మనిషిలో మనిషిని
ఏ వేషం వేస్తానో—ఏ వేళ వస్తానో
ఎదురొస్తే ఏరేస్తా ఏదైనా సాధిస్తా
నాపేరే యుగంధర్...యుగంధర్... నాకోసవే

పాట 5

రచన : సి. నా. రె.
పాడినది : ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం

సాకీ : గంజాయిదమ్ము బిగించి కొడితే—ఆపై
కారాకిళ్ళీ నమిలితే
ముల్లోకాలు ఆరె అరె భాయీ—మన
కాళ్ళకు సలాం చేస్తాయి !

పల్లవి : ఓరబ్బా యేసుకున్నా కిళ్ళీ
వారె వారె ఒళ్ళంత తిరిగెను మళ్ళీ !
మత్తుగ ఉందిర ఓ బేటా
నిజమే చెబుతా ఈ పూట

నేననలే—యేమెరుగని యెర్రోణ్ణి
మరేమో—ఏలూరు సిన్నోణ్ణి ఓరబ్బా

చరణం 1 : నాకథ మారింది—ముళ్ళకంపలో పడ్డాను రోయ్—హాయ్
నా ఖర్మకాలింది కత్తిమీది సామయ్యిందిరోయ్—హాయ్
పరదాగా తిరిగేవాణ్ణి—దొరలాగా బతికేవాణ్ణి
ఎవరో పెద్దల రంగులవల్లో—ఇరుక్కుపోతిని రోయ్
ఇంక నేనెట్టా! తట్టుకోను రోయ్ నేనసలే

చరణం 2 : ఒక అందాల బొమ్మ—నేనంటేనే పడిచచ్చేరోయ్—హాయ్
ఒక గులాబి గుమ్మ—నా గుండెల్లో పడకేసేరోయ్—హాయ్
ఎర్రా ఎర్రాగుంది! అది బుర్రా బుర్రాగుంది—వహ్వా
మొర్రెత్తించి—కిర్రెక్కించి యేమేమో చేసింది !
ఇంకనేనెట్టా! తట్టుకోనురోయ్! నేనసలే

సాంకేతిక నిపుణులు

కథ :	సలీం జావెద్
మాటలు :	డి. వి. నరసరాజు
పాటలు :	డా. సి. నారాయణరెడ్డి, ఆత్రేయ, వేటూరి
నేపధ్యగానం :	ఎస్. జానకి, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం
ఛాయాగ్రహణం :	యమ్. సి. శేఖర్
కళ :	చలం
కూర్పు :	పి. వెంకటేశ్వరరావు
నృత్యములు :	శీను
స్టంట్సు :	శ్యామ్ సుందర్
దుస్తులు :	జె. బాబు, వాలేశ్వరరావు, మోహన్, శ్రీనివాస్, తంబు
అలంకరణ :	పీతాంబరం, మాధవయ్య, అర్జునరావు, సత్యం, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, సింగ్, సాంబయ్య
స్టిల్స్ :	రామస్వామి
పబ్లిసిటీ :	గంగాధర్
ప్రెస్ పబ్లిసిటీ :	హరనాధ్
శబ్దగ్రహణం :	
ప్రొడక్షన్ మేనేజరు :	ప్రకాష్
ప్రొడక్షన్ కంట్రోలర్ :	రాందాసు
సహాయ దర్శకులు :	ఆదుర్తి సత్య రవీంద్ర బాబు, కె. ఆర్. మోహనరావు
సహ దర్శకుడు :	బండ్రెడ్డి నరసింహారావు

కాంతి ప్రింటింగ్ ప్రెస్ విజయవాడ–520 002.

